విలేకరులు కావలెను

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్
రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న
పరివర్తన అవాజ్ దినపత్రికలో
పనిచేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్,
నియోజకవర్గ ఆర్.సిలు,
మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఉత్సాహం కలిగిన
యువతీ, యువకులు కావలెను.

సీనియర్లకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.

పరివర్తన ఆవాజ్

TGBIL/25/A2214 తెలుగు ఉర్దూ దినపత్రిక

PARIVARTHANA AWAAZ

పేపర్‌లో యాడ్స్ కొరకు సంప్రదించండి


9704903467

8886183468

కామారెడ్డి - హైదరబాద్ - వరంగల్ - సంగారెడ్డి | 06-11-2026 శుక్రవారం | సంపుటి:02 సంచిక : 36 | రూ॥ 5-00 పేజీలు : 3

బోయిని రాజేశ్వరికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

వరంగల్ జిల్లా ప్రతినిధి పరివర్తన ఆవాజ్ తెలుగు దినపత్రిక నవంబర్ 5 : వరంగల్ మున్సిపల్ 56వ డివిజన్ గోపాలపురంకి చెందిన స్వర్గీయ బోయిని (శీలం) రాజేశ్వరి ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజేశ్వరి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి, కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని, దివంగత బోయిని రాజేశ్వరి ఆత్మకు శాంతి



చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, 56వ డివిజన్ అధ్యక్షులు కొంకా హరిబాబు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు.

పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ప్రజా ప్రభుత్వం

మల్లారెడ్డిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యేని

పరివార్తన అవాజ్ తెలుగు దినపత్రిక వరంగల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 5 పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. హసన్పర్తి మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారు పున్నం మురళి రజిత నిర్మించుకున్న నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హాజరై ఇంటి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా నూతన గృహంలోకి అడుగుపెడుతున్న లబ్ధిదారు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలన్నది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన పేదలకు ఆర్థిక సహాయం అందిస్తూ వారి సొంతింటి కలను నిజం చేస్తున్నామని పేర్కొన్నారు. ఇల్లు అనేది ప్రతి కుటుంబానికి



కేవలం నివాసం మాత్రమే కాదని, అది ఆత్మగౌరవానికి, భద్రతకు, భవిష్యత్తుకు ప్రతీక అని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధిదారులు నాణ్యతతో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని సూచించారు.నిఅర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, పేదల సంక్షేమం, గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి పల్లె గ్రామ సర్పంచ్ గాజు కృష్ణవేణి యుగేందర్ యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ కుమారస్వామి, డైరెక్టర్లు రత్నాకర్, ఐలి గౌడ్, మల్లారెడ్డిపల్లె మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు గట్ల సాంబయ్య,జిల్లా యువజన నాయకులు జెట్టి యుగేందర్, అర్వపల్లి సర్పంచ్ ప్రభాకర్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలను ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణిని



పరివర్తన అవాజ్ తెలుగు దినపత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 5 : కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 35వ వార్డులో భారతి రాజూ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సుమారు రూ.22 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ పాల్గొన్నారు.నినిఈ సందర్భంగా పాఠశాలను ప్రారంభించి, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి ప్రైవేటు సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలలకు సహకారం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. సుమారు రూ.22 లక్షలతో పాఠశాల భవనాన్ని నిర్మించి విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించిన శ్రీమతి భారతి కి, ఎస్ సి ఎస్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.నినిప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు అందినప్పుడే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని చైర్‌పర్సన్ పేర్కొన్నారు.నినిఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ కాసార్ల గోదావరి, కమిషనర్ పర్వతాలు ,కౌన్సిలర్స్ వినోద రాజు పాటిల్, మాధవి, టి పి ఓ దేవరాజు, డి ఇ ఓ మల్లికార్జున్, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ట్రస్ట్ ప్రతినిధులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

చిన్నారి శివ్ కార్తివన్ అన్నప్రాశన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

వరంగల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 5 పరివర్తన అవాజ్ తెలుగు దినపత్రిక : చిట్యాల మండలం గుంటూరుపల్లి గ్రామంలో పాశం శ్రీ హర్ష – శివాని దంపతుల కుమారుడు చిన్నారి పాశం శ్రీ శివ్ కార్తివన్ అన్నప్రాశన కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ శుభకార్యానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావులి, హన్మకొండ డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామిరెడ్డిలి, వరంగల్ డీసీసీ అధ్యక్షులు మహమ్మద్ అయూబ్, హన్మకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ తో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం చిన్నారి శ్రీశివ్ కార్తివన్‌కు అన్నప్రాశన వేడుక శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువచ్చేలా ఉన్నతంగా ఎదగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. అలాగే పాశం హర్ష -- శివాని దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి కుటుంబంలో ఎల్లప్పుడూ సంతోషాలు, ఆనందాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా



ముచ్చటించి, వేడుకలో కొంత సమయం గడిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, జిల్లా ఎస్సీ సెల్ చైర్మెన్ సిలువేరు శ్రీనివాస్, 56వ డివిజన్ అధ్యక్షులు కొంకా హరిబాబు,14వ డివిజన్ అధ్యక్షులు సయ్యద్ ఇంతియాజ్, ఐనవోలు మండల అధ్యక్షులు నకరకంటి మోహన్ గౌడ్, హన్మకొండ జిల్లా జెబిఎం చైర్మెన్ జన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, కల్లెడ పి ఏ సి ఎస్ చైర్మెన్ పిన్నింటి అనిల్ రావు, మల్లారెడ్డిపల్లి పిఎసిఎస్ చైర్మన్ కుమారస్వామి,వరంగల్ జిల్లా సీనియర్ నాయకులు శివరాం,సీనియర్ నాయకులు, కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

జమ్మూ కాశ్మీర్ నేషనల్ టెన్నికాయిట్ టోర్నమెంట్‌కు ఎంపికైన

అభినందించిన హనుమకొండ డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి.


పరివర్తన అవాజ్ తెలుగు దినపత్రిక వరంగల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 5:తెలంగాణ టెన్నికాయిట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని అంబర్‌పేట్ జీహెచ్ఎంసీ ప్లేగ్రౌండ్‌లో ఇటీవల నిర్వహించిన 10వ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ టెన్నికాయిట్ ఛాంపియన్‌షిప్–2026 పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచి, జమ్మూ కాశ్మీర్‌లో జరగబోయే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు ఈరోజు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (ణజజ) అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. స్టేట్ టెన్నికాయిట్ అసోసియేషన్ ట్రెజరర్ మరియు హనుమకొండ జిల్లా సెక్రెటరీ అల్వాల రాజ్ కుమార్, ఉమ్మడి జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ ట్రెజరర్ ఎండి జహుర్ ల ఆధ్వర్యంలో ఈ క్రీడాకారులు డిసిసి అధ్యక్షులను కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ నెల 17 నుండి 21 వరకు జమ్మూ కాశ్మీర్‌లో నిర్వహించబోయే నేషనల్ లెవెల్ టెన్నికాయిట్ పోటీలలో వీరంతా తెలంగాణ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు.ఈ అంతర్ జిల్లాల టోర్నమెంట్‌లో ప్రతిభ చాటి జాతీయ స్థాయికి ఎంపికైన బాలికల విభాగంలో పరకాల్ టీజీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ జూనియర్ కళాశాలకు చెందిన జి. నవ్య (5వ స్థానం), చిట్యాల టీజీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ జూనియర్ కళాశాలకు చెందిన బి. జ్యోతి (6వ స్థానం), ఎల్కతుర్తి టీజీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ జూనియర్ కళాశాలకు చెందిన పి. ప్రవీణ (7వ స్థానం) మరియు హసన్‌పర్తి గిరిజన సంక్షేమ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన టి. అక్షయ (8వ స్థానం) నిలిచారు. అదేవిధంగా బాలుర విభాగంలో నర్సంపేట సైనిక్ స్కూల్ విద్యార్థి ఎమ్. యశ్వంత్ (1వ స్థానం), కరుణాపురం ఎంజేపీ విద్యాలయానికి చెందిన డి. వంశీ కృష్ణ (2వ స్థానం), ములుగు ప్రభుత్వ జూనియర్



కళాశాలకు చెందిన డి. సాయినాథ్ (3వ స్థానం), కరుణాపురం ఎంజేపీ విద్యాలయానికి చెందిన ఎ. పునీత్ కుమార్ (4వ స్థానం), ఏటూరునాగారం సాంఘిక సంక్షేమ పాఠశాలకు చెందిన జి. ఆకాష్ (5వ స్థానం), జకారం సాంఘిక సంక్షేమ పాఠశాలకు చెందిన జె. శ్రవణ్ (6వ స్థానం) మరియు ఏటూరునాగారం సాంఘిక సంక్షేమ పాఠశాలకు చెందిన ఎ. సాంబశివరావు (7వ స్థానం) జాతీయ స్థాయి పోటీలకు ఎంపికై సత్తా చాటారు.ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి క్రీడాకారుల మెరిట్ సర్టిఫికెట్లను పరిశీలించి ప్రత్యేకంగా అభినందించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు క్రీడల్లో ఇంతటి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికవడం హనుమకొండ జిల్లాకే కాకుండా తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణమని ఆయన కొనియాడారు. జమ్మూ కాశ్మీర్‌లో జరగబోయే జాతీయ పోటీల్లో కూడా విజయం సాధించి మన ప్రాంత కీర్తిని మరింత ఎత్తుకు చాటాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలియజేశారు. క్రీడాకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం తరపున ఎల్లప్పుడూ పూర్తి సహకారం ఉంటుందని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులతో పాటు వారి కోచ్‌లు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు



వర్ధన్నపేట పీఏసీఎస్ చైర్మన్ అబ్బిడి రాజిరెడ్డి ని ఘనంగా సన్మానించిన జిల్లా అధ్యక్షుడు అయూబ్



పరివర్తన అవాజ్ తెలుగు దినపత్రిక వరంగల్ జిల్లా ప్రతినిధి నవంబర్5:వర్ధన్నపేట పీఏసీఎస్ చైర్మన్‌గా ఇటీవల నియమితులైన అబ్బిడి రాజిరెడ్డి నేడు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని సందర్శించిన సందర్భంగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ పార్టీ మండల, డివిజన్ అధ్యక్షుల సమక్షంలో ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు...ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ మాట్లాడుతూ... రాజిరెడ్డి పీఏసీఎస్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టడం సంతోషకరమని, రైతుల సంక్షేమం, సహకార రంగ అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని ఆకాంక్షించారు. ఆయనకు ఈ పదవి మరిన్ని ప్రజాసేవా అవకాశాలను కల్పించాలని కోరుకుంటూ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, మండల అధ్యక్షులు పొశాల వెంకన్న, ఇస్లావత్ సావిత్రి, దాడి శివ, ఇండ్ల రవికుమార్, డివిజన్ అధ్యక్షులు జన్ను అరుణాకర్, సయ్యద్ ఇంతియాజ్, మాడుగుల రాజ్ కుమార్, అశోక్, మహమ్మద్ జానీ, పసునూరి శ్రవణ్, కాంగ్రెస్ నాయకులు మన్నె బాబురావు, ఎల్గొండ ప్రవీణ్, గోదాసి చిన్న, కిన్నెర రవి, మంద సన్నీ, షేక్ దస్తగిరి తో పాటు తదితరులు పాల్గొన్నారు....

దివ్యాంగుల పట్ల చూపించాల్సింది జాలి కాదు ప్రేమ, చేయుత

మానసిక దివ్యాంగులు, బధిరులైన పిల్లలు చేసిన దీపావళి ప్రమిదెల స్టాల్ ను ప్రారంభించిన హన్మకొండ జిల్లా జడ్జి,వరంగల్ జిల్లా జడ్జి ట్రిబ్యునల్ కోర్టు మెంబర్ డాక్టర్ అనితా రెడ్డి





పరివర్తన అవాజ్ తెలుగు దినపత్రిక వరంగల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 5: డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసు అధారిటీ హన్మకొండ ఆధ్వర్యంలో హన్మకొండ జిల్లా కోర్టు ఆవరణలో మల్లికాంబ మనోవికాస కేంద్రం లోని మానసిక దివ్యాంగులు, బధిరులైన పిల్లలు చేసిన దీపావళి ప్రమిదెల స్టాల్ ను హన్మకొండ జిల్లా జడ్జి ఎం. సునిత, వరంగల్ జిల్లా జడ్జి నిర్మలా గీతాంబ, ట్రిబ్యునల్ కోర్టు మెంబర్ డాక్టర్ అనితా రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి స్టాల్ ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగుల పట్ల చూపించాల్సింది జాలి కాదని చేయుతని , ప్రోత్సాహాన్ని అందించాలని, వారిలోను ఎంతో ప్రతిభ దాగి ఉంటుందని ప్రేమ గా ప్రోత్సాహాన్ని అందిస్తే వారి లోని ప్రతిభ వెలికితీయవచ్చని దానికి సాక్షం పిల్లలు చేసిన ఈ దీపాల పెయింటింగ్ అలంకరణ అని అన్నారు, దివ్యాంగత్వం శరీరానికే కాని ప్రతిభకు కాదన్నారు, దివ్యాంగుల సేవ దైవ సేవతో సమానం అన్నారు, దీపావళి సందర్భంగా అందరూ బయట ప్రమిదెలు కొనే బదులుగా వీరు చేసినవి తీసుకుంటే వీరికి సహాయ సహకారాలు అందించిన వాళ్ళమవుతామని అన్నారు, జడ్జిలు, ఎడ్వకేట్స్ పిల్లలు తయారు చేసిన దీపాలు కొనుగోలు చేసారు, ఈ కార్యక్రమం లో హన్మకొండ జిల్లా జడ్జి సునిత, వరంగల్ జిల్లా జడ్జి నిర్మలా గీతాంబ, ట్రిబ్యునల్ కోర్టు మెంబర్ ,కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి, హన్మకొండ డి. ఎల్. ఎస్. ఏ సెక్రెటరీ పూజిత , వరంగల్ డి. ఎల్. ఎస్. ఏ సెక్రెటరీ పూజ , మల్లికాంబ మనోవికాస కేంద్రం నిర్వహకులు రామలీల, కళ్యాణ్, జడ్జిలు, అడ్వకేట్స్ తదితరులు పాల్గొన్నారు

యువతలో ఎన్నికలలో ఓటు హక్కు ప్రాముఖ్యత పై అవగాహన పెంపొందించాలి.

ఎలక్టోరల్ లిటరసీ క్లబ్‌ల ద్వారా విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించాలి

వీడియో కాన్ఫరెన్స్ లోపాల్గొన్న జిల్లా కలెక్టర్ సత్య శారద...తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి..





పరివర్తన అవాజ్ తెలుగు దినపత్రిక వరంగల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 5: యువతలో ఎన్నికలలో ఓటు హక్కు ప్రాముఖ్యత పై అవగాహన పెంపొందించాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్నారు.గురువారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) భారత ఎన్నికల సంఘం యువతలో ఎన్నికల అవగాహనను పెంపొందించేందుకు చేపట్టిన కొత్త కార్యక్రమాల్లో భాగంగా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ... యువతలో ప్రజాస్వామ్య విలువలు, ఎన్నికల ప్రక్రియ, ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందించేందుకు భారత ఎన్నికల సంఘం ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టింది. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ఎలక్టోరల్ లిటరసీ క్లబ్‌ల (ఎన్నికల అక్షరాస్యత క్లబ్‌లు) ద్వారా విద్యార్థులకు వ్యానరచన, క్విజ్ పోటీలను నిర్వహించాలని నిర్ణయించారు.నిఈ పోటీలను మూడు దశల్లో నిర్వహించనున్నారు. మొదటి దశలో నవంబర్ 2 నుంచి 7వ తేదీ వరకు పాఠశాలలు, కళాశాలల స్థాయిలో పోటీలు నిర్వహిస్తారు. అనంతరం నవంబర్ 10 నుంచి 13వ తేదీ వరకు నియోజకవర్గ స్థాయిలో, నవంబర్ 16 నుంచి 18వ తేదీ వరకు జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించనున్నారు.విద్యార్థుల్లో ఎన్నికల వ్యవస్థపై అవగాహన పెంపొందించడం, ప్రజాస్వామ్య ప్రక్రియలో యువత భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం, బాధ్యతాయుతమైన ఓటర్లుగా తీర్చిదిద్దడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.నివిద్యార్థులు వ్యాసరచన, క్విజ్ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని ఎన్నికల ప్రక్రియ, ఓటు హక్కు, ప్రజాస్వామ్య వ్యవస్థపై తమ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. విద్యాసంస్థల్లో ఏర్పాటు చేసిన ఎలక్టోరల్ లిటరసీ క్లబ్‌ల ద్వారా ఈ పోటీలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు, విద్యాసంస్థల యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.నియువతలో ఎన్నికల అక్షరాస్యతను పెంపొందించడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయవచ్చని, ఎన్నికల ప్రక్రియలో చైతన్యవంతమైన యువత భాగస్వామ్యం ఎంతో కీలకమని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని వారి సూచనలు పాటించగలమని పేర్కొన్నారు.నివిడియో కాన్ఫరెన్స్ లో నిఅదనపు కలెక్టర్ రెవెన్యూ ఎల్ కిషోర్ కుమార్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్, డియార్వో విజయలక్ష్మి, వరంగల్ ఆర్డీవో సుమ ,నర్సంపేట ఆర్డీవో ఉమారాణి సంబధిత అధికారులు పాల్గొన్నారు.

మామునూరు విమానాశ్రయంను పరిశీలించిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్...

జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్..

పరివర్తన అవాజ్ తెలుగు దినపత్రిక వరంగల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 5: మామునూరు విమానాశ్రయాన్ని గురువారం జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ మామునూరు విమానాశ్రయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా జాతీయ ఎస్టీ కమిషన్ నభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ...మామునూరు విమానాశ్రయం వరంగల్ ప్రజల చిరకాల ఆకాంక్ష అని అన్నారు.తెలంగాణలో విమానాశ్రయాల అభివృద్ధి మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని, ఆంధ్రప్రదేశ్‌లో ఆరు విమానాశ్రయాలు ఉండగా తెలంగాణలో ప్రస్తుతం ఒకే విమానాశ్రయం ఉందని పేర్కొన్నారు.నిజాం కాలంలోనే వరంగల్‌లో విమానాశ్రయం నిర్మాణం జరిగిందని, అయితే కొన్ని కారణాల వల్ల అది ప్రస్తుతం వినియోగంలో లేకుండా పోయిందని అన్నారు. తిరిగి మామునూరు విమానాశ్రయం ప్రారంభం కానుండటం వరంగల్ ప్రజలకు సంతోషకరమైన విషయమని, ఈ ప్రాంత ప్రజల కల సాకారం కాబోతోందని పేర్కొన్నారు.తెలంగాణలో రోడ్లు, రైల్వేలు, ఆసుపత్రులు తదితర మౌలిక సదుపాయాల అభివృద్ధి వేగంగా జరుగుతోందని తెలిపారు. మామునూరు విమానాశ్రయం అందుబాటులోకి వస్తే వరంగల్‌తో పాటు పరిసర జిల్లాల ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడి, ప్రాంతీయ అభివృద్ధికి మరింత దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.నిగతంలో ప్రభుత్వ ఆసుపతుల సాధారణ ప్రసవాలకు గాను ఆపరేషన్ కి ప్రాధాన్యత ఇచ్చేవాళ్ళు, ప్రస్తుతం మన ఆడబిడ్డల ఆరోగ్యాన్ని దృష్టిలో



ఉంచుకుని ప్రభుత్వ ఆసుపత్రులలో నార్మల్ డెలివరీలను పూర్తిస్తున్నాం అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ.. మామునూరు ఎయిర్పోర్ట్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఎయిర్పోర్ట్ లో భూమి కోల్పోనవారిలో ఎస్సీ 55 , ఎస్టీ1, బీసీ లు 214, ఓసి లు 60 మంది ఉన్నట్లు జిల్లా కలెక్టర్ వివరించారు.ఎస్సీ ఎస్టీ లకు రాజ్యాంగం కల్పించిన హక్కుల పరిరక్షణకు ముందు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిల్లా అటవీ అధికారి నిఖిత, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వెంకన్న,అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎల్ కిషోర్ కుమార్, డియార్వో విజయలక్ష్మి, వరంగల్ ఎయిర్‌పోర్ట్ అథారిటీ అధికారి నటరాజ్, ఆర్ అండ్ బి. ఎస్. ఇ. సురేష్ బాబు, ఎలక్ట్రిసిటీ ఎస్. ఇ ఆనందం ఆర్డీవో సుమ, ఖిలా వరంగల్ తహసిల్దార్ ఇక్బాల్ , సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద..



పరివర్తన ఆవాజ్ తెలుగు దినపత్రిక వరంగల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 5: జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ (ఎన్ సి ఎస్ టి) సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్‌ను గురువారం వరంగల్‌లోని హరిత కాకతీయ హోటల్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మర్యాదపూర్వకంగా కలిశారు.నిఈ సందర్భంగా కమిషన్ సభ్యులకు జిల్లా కలెక్టర్ పూల మొక్కను అందించి సాదరంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారి వెంట ఆర్డీవో సుమ,వరంగల్ తహసిల్దార్ శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

విదేశీ పర్యటన ముగించుకుని స్వదేశానికి చేరుకున్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య,ఎమ్మెల్యే కడియం శ్రీహరి..

శంషాబాద్ విమానాశ్రయంలో భారీ ఎత్తున అపూర్వ స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.నిఎంపీ, ఎమ్మెల్యేలకు పుష్పగుచ్ఛాలతో ఆత్మీయ అభినందనలు వెల్లువ....

పరివర్తన అవాజ్ తెలుగు దినపత్రిక వరంగల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 5: విదేశీ పర్యటనను విజయవంతంగా ముగించుకుని స్వదేశానికి తిరిగి వచ్చిన వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కు హైదరాబాద్‌లోని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. విమానాశ్రయానికి చేరుకున్న ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి కి పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో నత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.నివిదేశీ పర్యటనను విజయవంతంగా ముగించుకుని తిరిగి వచ్చిన ఎంపీ,ఎమ్మెల్యేకి స్వాగతం పలికేందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. పార్టీ శ్రేణుల నినాదాలు, అభిమానుల అభినందనల మధ్య వారికి ఘన స్వాగతం పలికారు. దీంతో విమానాశ్రయ ప్రాంగణంలో పార్టీ శ్రేణుల కోలాహలంతో సందడి వాతావరణం నెలకొంది. ప్రజా



సంక్షేమం, సమస్యల పరిష్కారం, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించడమే లక్ష్యంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి నిరంతరం కృషి చేస్తున్నారు. విదేశీ పర్యటన అనంతరం స్వదేశానికి చేరుకున్న వారికి కాంగ్రెస్ శ్రేణులు పెద్దఎత్తున స్వాగతం పలకడం పార్టీ నాయకులు, కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు తమపై చూపిస్తున్న అభిమానానికి, ఆత్మీయ స్వాగతానికి ఎంపీ కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి పార్టీ ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

మాజీ ఎంపీటీసీ, సొసైటీ డైరెక్టర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు..



పరివర్తన అవాజ్ తెలుగు దినపత్రిక వరంగల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 5:హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం రెండవ డివిజన్ పరిధిలోని వంగపహాడ్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ మార్త రవీందర్, సొసైటీ డైరెక్టర్ ఇంజపురి రాము ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందిన అనంతరం ప్రస్తుతం తమ నివాసాల్లో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు వారి నివాసాలకు వెళ్లి పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ధైర్యంగా ఉండాలని, ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజా జీవితంలో ఎన్నో సంవత్సరాలుగా సేవలందించిన నాయకులు, కార్యకర్తల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వారికి అండగా ఉంటామని ఎమ్మెల్యే నాగరాజు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, వంగపహాడ్ పాక్స్ చైర్మన్ అనిల్ రెడ్డి, మాజీ పాక్స్ చైర్మన్ మెరుగు రాజేష్ గౌడ్,జిల్లా ఎస్సీ సెల్ చైర్మెన్ సిలువేరు శ్రీనివాస్, మాజీ డివిజన్ అధ్యక్షులు పొన్నాల రఘు,56వ డివిజన్ అధ్యక్షులు కొంకా హరిబాబు, సీనియర్ నాయకులు దోమ కుమార్,శివరాం, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ నూతన చైర్మన్ లను ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అభినందనలు



పరివర్తన అవాజ్ తెలుగు దినపత్రిక వరంగల్ జిల్లా ప్రతినిధి నవంబర్5: వంగపహాడ్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పి ఏ సి ఎస్) నూతన చైర్మన్ అనిల్ రెడ్డి ని, మల్లారెడ్డి పల్లె సొసైటీ చైర్మన్ బయ్యగొని కుమార్ స్వామి ని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు సొసైటీ కార్యాలయంలో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.... ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన చైర్మన్‌గా ఎన్నికైన అనిల్ రెడ్డి, కుమారస్వామి కు, పాలకవర్గానికి అభినందనలు తెలియజేశారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధి లక్ష్యంగా సహకార సంఘాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. రైతులకు ప్రభుత్వ పథకాలు, సహకార సంఘం ద్వారా అందే సేవలు సమర్థవంతంగా చేరేలా కృషి చేయాలని ఆకాంక్షించారు. రైతుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సంఘం అభివృద్ధికి, రైతుల ఆర్థిక పురోగతికి నూతన చైర్మన్లు తమ వంతు కృషి చేయాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ సందర్భంగా చైర్మెన్లకు శాలువాతో సన్మానం చేసి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, డివిజన్ మాజీ అధ్యక్షులు పొన్నాల రఘు,సీ ఈవో పరమేశ్వర్,పొన్నాల కిరణ్,సీనియర్ నాయకులు దోమ కుమార్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పాలన ఆఫీసర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా లింగాపూర్ రాజు ఎన్నిక



పరివర్తన అవాజ్, నవంబర్ 5 : తెలంగాణ గ్రామ పాలన ఆఫీసర్స్ యూనియన్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులుగా లింగాపూర్ రాజు ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కామారెడ్డి పట్టణంలోని ఆర్. అండ్.బి గెస్ట్ హౌస్లో తెలంగాణ గ్రామ పాలన ఆఫీసర్స్ యూనియన్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులుగా లింగాపూర్ రాజు, ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీకాంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ బోరంచ నరేష్, జయంతి సెక్రటరీ డి రాజు, ఆర్గనైజర్ సెక్రటరీ రవి శ్రావణ్, విజయ్ అసోసియేషన్ అధ్యక్షులుగా అడ్డి రవి, ఆర్,బాబు. పీ శంకర్, కోశాధికారి కెంగేరాల సత్యం, ఉపాధ్యక్షులు సిద్ధం కిషన్, కిషన్ ప్రసాద్, దాసరి సాయిలు, ధారబోయిన పర్వయ్య, సలహాదారులు ప్రభాకర్ సాయికుమార్ శంకర్ కార్యవర్గ సభ్యులు పి రాజు, ఎం, హరి, మారుతి, రవి, కే రాజశేఖర్ జె రాజేందర్, ఏ రవి ఎన్నుకున్నారు

పల్లె వెలుగు బస్సు రాదు.ఎక్స్ ప్రెస్ బస్సు ఆపరు

ఆర్టీసీ డ్రైవర్లు పల్లె వెలుగు బస్సును గ్రామ స్టేజి దాటి 100 మీటర్ల దూరంలో ఆపుతున్నారు వివిధ గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు



పరివర్తన అవాజ్, నవంబర్ 5 :కామారెడ్డి జిల్లా సదాశివనగర్ గాంధారి బాన్సువాడ మండలాలలో రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం అమలు చేయడంతో ఆర్టీసీ బస్సులలో మహిళ ప్రయాణికుల సంఖ్య విపరీతంగా పెరిగిన విషయం తెలిసిందే. ఇంతవరకు బాగానే ఉన్నా విద్యార్థులకు మాత్రం కష్టాలు తీవ్రమయ్యాయి. పలు గ్రామాల్లో పల్లె వెలుగు బస్సులు సరైన సమయానికి రాకపోవడంతో పాటు గ్రామాల మీదుగా వెళ్లే ఎక్స్ ప్రెస్ బస్సులను ఆపడం లేదు. ప్రధానంగా విద్యార్థులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కామారెడ్డి నుండి బాన్సువాడ వరకు సుమారు 22 బస్సు స్టేజీలు ఉన్నాయి. భూంపల్లి లింగంపల్లి. మల్లుపేట్. గుడిమెట్ మాధవపల్లి. గండివేట్ రాంపూర్ గడ్డ. గౌరారం. తిమ్మాపూర్. సర్వాపూర్ చిన్న పోతంగల్. పెద్ద పోతంగల్ . మేడిపల్లి. కృష్ణానగర్. జక్కలదని తాండ. ముందేల్లి ఎక్స్ రోడ్డు. పల్లె వెలుగు బస్సు రాదు ఎక్స్ ప్రెస్ బస్సు ఆపరు. గాంధారి మండలంలోని ముందేల్లి ఎక్స్ రోడ్డు సర్వాపూర్ పెద్ద పోతంగల్. మాత్రమే ఎక్స్ ప్రెస్ బస్సులు ఆపుతున్నారు దీనికి తోడు కామారెడ్డి బాన్సువాడ డిపోల నుంచి పల్లె వెలుగు బస్సులను కుదించి ఎక్స్ ప్రెస్ పెంచడంతో గ్రామాల నుంచి పట్టణానికి కళాశాలకు పాఠశాలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉన్న పల్లె వెలుగు బస్సులు సైతం సరైన సమయానికి రాకపోవడంతో వివిధ పనుల కోసం వెళ్లే ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీనికి తోడు బస్సులలో ప్రయాణికులు అధికంగా ఉండడంతో ఆర్టీసీ డ్రైవర్లు కొన్ని స్టేజీల వద్ద బస్సులు ఆపకుండా వెళ్ళిపోతున్నారు. అసలు ఆర్టీసీ పల్లె వెలుగు బస్సులు గంటకొకటి వస్తుండడం వచ్చిన బస్సులు ఆపకుండా వెళ్లిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. కొందరు ఆర్టీసీ డ్రైవర్లు బస్సును గ్రామ స్టేజి దాటి 100 మీటర్లు దూరంలో ఆపుతున్నారు చిన్నారులు వృద్ధులు ఇబ్బంది పడుతున్నారు కామారెడ్డి నుంచి బాన్సువాడ వరకు పల్లె వెలుగు బస్సులను పెంచాలని విధుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తూ బస్సులు ఆపకుండా వెళుతున్న డ్రైవర్లు కండక్టర్లపై చర్యలు తీసుకోవాలని వివిధ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

యూత్ ఫెస్టివల్‌లో గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ



పరివర్తన అవాజ్, నవంబర్ 5 : కామారెడ్డి జిల్లా మర్కల్ గ్రామం నందు ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కామారెడ్డి కి చెందిన విద్యార్థులు, కామారెడ్డి నందు నిర్వహించిన డిస్ట్రిక్ట్ లెవెల్ యూత్ ఫెస్టివల్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, బహుమతులు గెలుపొందారు. నాటక ప్రదర్శన లో ప్రథమ బహుమతి,జానపద నృత్య ప్రదర్శన లో ప్రథమ బహుమతి, జానపద గాన పోటీలో ద్వితీయ బహుమతి సాధించారు. గెలుపొందిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. శోభారాణి, వైస్ ప్రిన్సిపాల్ ఎస్. కృష్ణవేణి, కల్చరల్ కమిటీ కో ఆర్డినేటర్ డాక్టర్.కే.వనజ, సభ్యులు నవనీత, ప్రియాంక తో పాటు అధ్యాపక బృందం అభినందించారు.

అన్నాసాగర్‌లో పేకాట స్థావరంపై పోలీసుల దాడి.. 8 మంది అరెస్ట్

రూ.24,600 నగదు, 6 సెల్‌ఫోన్లు, 4 ద్విచక్ర వాహనాలు స్వాధీనం



పరివర్తన అవాజ్, నవంబర్ 5 ఎల్లారెడ్డి: మండల పరిధిలోని అన్నాసాగర్ గ్రామంలో పేకాట ఆడుతున్న స్థావరంపై ఎల్లారెడ్డి పోలీసులు దాడి నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న 8 మందిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుంచి రూ. 24,600 నగదు, 6 మొబైల్ ఫోన్లు, 4 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎల్లారెడ్డి ఎస్సై రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పేకాట, జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదానికి బానిసై కుటుంబాలను ఇబ్బందుల్లోకి నెట్టుకోవద్దని, యువత తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. గ్రామాల్లో ఎక్కడైనా పేకాట, జూదం నిర్వహిస్తున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.



